నవతెలంగాణ
మంగళవారం 15 జులై 2025
www.navatelangana.com

# దోస్త్ దరఖాస్తు గడువు పొడిగించాలి



- బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి లింగంగౌడ్

నవతెలంగాణ-ఓయూ

ఎంసెట్ కౌన్సిలింగ్‌ను దృష్టిలో పెట్టుకొని డిగ్రీ కళాశాలలో ప్రవేశాలకు ఉద్దేశించిన దోస్త్ దరఖాస్తు గడువును పొడిగించాలని కోరుతూ సోమవారం ఉన్నత విద్యామండలి కార్యాలయంలో విద్యామండలి చైర్మెన్, దోస్త్ కన్వీనర్ బాలకిష్టారెడ్డికి తెలంగాణ విద్యార్థి యువజన పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు బూర శ్రీనివాస్‌తో కలిసి విజ్ఞప్తి చేసినట్టు బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా లింగంగౌడ్ మాట్లాడుతూ ఆగస్టు మొదటి వారం వరకు ఎంసెట్ చివరి కౌన్సెలింగ్ ప్రవేశాలకు అవకాశం ఉందని తెలిపారు. ఎంసెట్‌లో సీటు దక్కని వారు గతంలో ఆన్లైన్‌లో దరఖాస్తు చేసుకోని వారు ఒక విద్యా సంవత్సరం నష్టపోయే ప్రమాదం ఉంది కనుక విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని గడువు పోడగించాలని వినతిపత్రంలో జాజుల లింగంగౌడ్ పేర్కొన్నారు.